పాకాలను తీర్చిదిద్దిన చరిత్ర బీఆర్‌ఎస్‌దే

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, ఆగస్టు 9: రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పాకాల సరస్సును అన్ని విధాలా తీర్చిదిద్దిన చరిత్ర బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదే అని, అప్పుడు చేసిన పనుల వల్లే ప్రస్తుత వానకాలం సీజన్‌లో తక్కువ వర్షపాతం నమోదైనా అలుగు పోస్తున్నదని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఒక ప్రకటనలో అన్నారు. పాకాల మత్తడి దుంకుతున్న సందర్భంగా శుక్రవారం ఆయన రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. గోదావరి జలాలు పాకాల సరస్సుకు వరంలా మారాయని చెప్పారు. గోదావరి జలాలు తీసుకొచ్చేందుకు తాను ఎంతో కృషి చేశానని గుర్తుచేసుకునారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాజెక్టులపై సమైక్య పాలకులు వివక్ష చూపారన్నారు. ఈ వివక్షను చెరిపేస్తూ చరిత్రను తిరగరాసింది తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని చెప్పారు. రాష్ట్రంలోనే జల వనరులు వేసవిలో సైతం మత్తళ్లు దుంకేలా చేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు.

గిర్మాజీపేట: మొక్కలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ అరుణ

నల్లబెల్లి : స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

పోచమ్మమైదాన్: చెత్తాచెదారాన్ని తొలగిస్తున్న కార్పొరేటర్ కుమారస్వామి

ముగిసిన 'స్వచ్ఛదనం-పచ్ఛదనం'

- చివరి రోజు ముమ్మరంగా మొక్కలు నాటిన అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు
- ఊరూరా అవగాహన ర్యాలీలు
- మొక్కలతో మానవ మనుగడ
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి
- జీవకోటి మనుగడకు మొక్కలే ఆధారం
- కలెక్టర్ డాక్టర్ సత్య శారద

గీసుగొండ: మొక్కనాటి నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే రేవూరి, మేయర్ సుధారాణి, కలెక్టర్ సత్యశారద, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

నర్సంపేట: మొక్క నాటుతున్న అదనపు కలెక్టర్ సంధ్యారాణి

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: జిల్లావ్యాప్తంగా స్వచ్ఛదనం- పచ్ఛదనం కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు చివరి రోజు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఊరూరా అవగాహన ర్యాలీలు నిర్వహించి, పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఇందులో భాగంగా గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ రెడ్డిపాలెంలో విద్యార్థులు, స్థానికులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ సత్య శారద, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడేతో కలిసి ఎమ్మెల్యే రేవూరి మొక్కలు నాటారు. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని ఆయన అన్నారు. మేయర్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ పరిధిలో 11 లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. అలాగే, మండలంలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో మమునూరు ఏసీపీ తిరుపతి, సీఐ బాబులాల్ సిబ్బందితో కలిసి 250 మొక్కలు నాటారరు.

వర్ధన్నపేట: మొక్క నాటుతున్న పోలీసులు

పర్యావరణాన్ని పరిరక్షించాలి

జీవకోటి మనుగడకు మూలాధారమైన పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ

నెక్కొండ: కార్యక్రమంలో పాల్గొన్న డీసీపీ రవీందర్, ఏసీపీ కిరణ్

కృషి చేయాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద కోరారు. స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా లక్నేపల్లిలోని జడ్పీహెచ్‌ఎస్ ఆవరణలో ఆమె ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థుల ఉపన్యాసాలను ఆసక్తిగా విన్నారు. తర్వాత ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల పుట్టిన రోజు సందర్భంగా ఉపాధ్యాయులు పిల్లల చేతులమీదుగా మొక్కలు నాటించి వాటిని రక్షించాలని సూచించారు. అనంతరం వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్నేపల్లిలో పలు వీధులను పరిశీలించి అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి విద్యార్థుల సంఖ్యను పెంచాలని, నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా గ్రామంలోని దివగంత మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు కాంస్య విగ్రహానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి, డీఆర్డీవో కౌసల్యాదేవి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏపీఎం మహేందర్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. నర్సంపేటలో సివిల్ సప్లయ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మొక్కలు నాటారు. సివిల్ సప్లయ్ డీఎం సంధ్యారాణి, నర్సంపేట మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గంధం నరేందర్, కార్యదర్శి మాధవశంకర్, యుగంధర్‌రావు, దామోదర్ పాల్గొన్నారు. వరంగల్ కరీమాబాద్‌లోని పలు డివిజన్లలో కార్పొరేటర్లు పల్లం పద్మ, పోశాల పద్మ, మరుపల్ల రవి, గుండు చందన స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమం నిర్వహించారు. వరంగల్ 36వ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ పాల్గొని మొక్కలు నాటారు. ఖానాపురం పీహెచ్‌సీ ఆవరణలో డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రకాశ్ వైద్య సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లిలోని బృహత్ పల్లెప్రకృతి వనంలో మండల ప్రత్యేక అధికారి సురేష్ కుమార్, ఎంపీడీవో శ్రీమతి వెంకటరమణ ఆధ్వర్యంలో అధికారులు, మహిళా సంఘాల

ఖానాపురం: పీహెచ్‌సీ ఆవరణలో మొక్క నాటుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

ప్రతినిధులు పెద్ద సంఖ్యలో మొక్కలు నాటారు. నెక్కొండ వ్యవసాయ మార్కెట్ ఆవరణలో పోలీసుల ఆధ్వర్యంలో వరంగల్ డీసీపీ రవీందర్ ఏసీపీ కిరణ్, సీఐ చంద్రమోహన్, ఎస్సై మహేందర్, జేడీఏ ఉషాదయాళ్, తహసీల్దార్ రాజ్‌కుమార్‌తో కలిసి మొక్కలు నాటారు. శ్రీవికాస్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ తాటిపర్తి అంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్, ఎస్సై పర్యావరణంపై అవగాహన కల్పించారు. నర్సంపేటలో 12వ వార్డు కౌన్సిలర్ ఎండీ మహబూబ్ పాషా ఆధ్వర్యంలో డ్రైనేజీలు, మురుగు గుంతల్లో ఆయిల్‌బాల్స్ వేసి, రోడ్ల వెంట బ్లీచింగ్ ఫౌడర్ చల్లారు. నల్లబెల్లి మండలం రుద్రగూడెంలోని పల్లెప్రకృతి వనంలో మండల ప్రత్యేక అధికారి గోవిందరాజన్

వరంగల్‌చౌరస్తా: మొక్క నాటుతున్న డిప్యూటీ మేయర్ రిజ్వానాషమీమ్

కలుపు మొక్కలను తొలగించారు. వరంగల్ 33వ డివిజన్ కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. చెన్నారావుపేట మండలం ఖాదర్‌పేటలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ బాలాజీ మొక్కలు నాటారు. వరంగల్ 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి ఆధ్వర్యంలో కొత్తవాడ తోట మైదానంలో శ్రమదానం చేశారు. 13వ డివిజన్‌లోని సీకేఎం కాలేజీ నుంచి బాబూ జగ్జీవన్‌రాం జంక్షన్ వరకు కార్పొరేటర్ సురేశ్‌కుమార్ జోషి ఆధ్వర్యంలో పూల మొక్కలు నాటారు. దుగ్గొండి మండలం వెంకటపురంలో ఎంపీడీవో లెక్కల అరుందతి ఆధ్వర్యంలో మండల ప్రత్యేక అధికారి, డిప్యూటీ డైరెక్టర్ సంగీత లక్ష్మి సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. పర్వతగిరి మండలంలోని అనంతారం, గోపనపెల్లి, సీకే తండా, చింతనెక్కొండలో మొక్కలు నాటారు. ఏనుగల్ సబ్‌స్టేషన్‌లో ఏడీఈ చంద్రమౌళి, ఏఈ రవి కుమార్ మొక్కలు నాటారు. రాయపర్తి మండలం కొండూరులో నిర్వహించిన ర్యాలీలో మండల ప్రత్యేకాధికారి, జిల్లా మత్స్య శాఖాధికారి ఏ నాగమణి పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్, ఎంపీడీవో గుగులోత్ కిషన్‌నాయక్, ఎంపీవో తుల రామ్మోహన్‌తో కలిసి మొక్కలు నాటారు. గ్రామస్తులకు చెత్త బుట్టలు పంపిణీ చేశారు.

కరీమాబాద్‌లో..

చెత్త తొలగింపు

'నమస్తే తెలంగాణ'కు స్పందన

పోచమ్మమైదాన్, ఆగస్టు 9: ఎట్టకేలకు వాసవీ కాలనీ రోడ్డులో పేరుకుపోయిన చెత్తను శుక్రవారం తొలగించారు. వాసవీ కాలనీలో రోడ్డుపైనే చెత్త శీర్షికతో గురువారం నమస్తే తెలంగాణలో కథనం ప్రచురితమైంది. స్పందించిన మున్సిపల్ సిబ్బంది రోడ్డుపై ఉన్న చెత్తాచెదారాన్ని తెలగించడంతో స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

శుభ్రం చేసిన రోడ్డు

ఘనంగా ఆదివాసీ దినోత్సవం

ఖానాపురం : సైనిక్‌స్కూల్‌లో ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు

ఖానాపురం/గీసుగొండ, ఆగస్టు 9: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని శుక్రవారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఖానాపురం మండలంలోని మంగళవారిపేటలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో, అశోక్‌నగర్ సైనిక్‌స్కూల్‌లో వేడుకలు నిర్వహించారు. మంగళవారిపేటలో డీటీడీవో సౌజన్య, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు గొంది నాగేశ్వర్‌రావు, సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సురేందర్ కుమ్రంభీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి జెండా ఎగురవేశారు. గీసుగొండ మండలం పరిధి గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ జాన్‌పాకలోని జిల్లా కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా ఆదివాసీ తోటి తెగ అధ్యక్షుడు రఘు హాజరై జెండాఆవిష్కరించి కుమ్రం భీం చిత్రపటానికి పూలమాల వేశారు.

హక్కుల సాధనకు పోరాడాలి

వరంగల్‌చౌరస్తా: జల్, జంగల్, జమీన్లను రక్షించి వాటిపై హక్కులను సాధించుకునేందుకు పోరాటాలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. భారత మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ(ఐక్య) జిల్లా కమిటీ సమావేశం ఓంకార్ భవన్‌లో సుంచు జగదీశ్వర్ అధ్యక్షతన నిర్వహించారు. ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం అంటే భూమి, ప్రకృతిని, గాలి, నీటిని పరిరక్షించుకోవడమని నేటి సమాజం గుర్తించాలని రవి అన్నారు. నాయకులు వస్కుల మట్టయ్య, గోనె కుమారస్వామి, పెద్దారపు రమేశ్, నర్ర ప్రతాప్, బాబురావు, కొమురయ్య, ఇస్మాయిల్, రాజాసాహెబ్, మల్లికార్జున్, నగేశ్, సదానందం, రమేశ్, రాజు, ప్రభాకర్, కుమారస్వామి పాల్గొన్నారు.

అసంపూర్తి పనులను పూర్తి చేయాలి

నర్సంపేటరూరల్, ఆగస్టు 9: ఇటుకాలపల్లి జీపీ పరిధిలోని నర్సింగాపురంలో అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని పీవైఎల్ జిల్లా నాయకుడు లింగదారి శంకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రామంలో పీవైఎల్ ఆధ్వర్యంలో నాయకులు, గ్రామస్తులతో కలిసి మేడపల్లి ప్రధాన రహదారిపై నిరసన తెలిపారు. నాయకులు గొర్రె రాజు, బీ మధు, ఎన్.మహేందర్, ఎల్ బాలాజీ, గుర్రాల శంకర్, గొర్రె భిక్షపతి, సాయికిరణ్, గణేశ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

దంపతులపై దుండగుల దాడి

ఖిలావరంగల్, ఆగస్టు 9: దంపతులపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసిన ఘటన శుక్రవారం రాత్రి శివనగర్ రుద్రమనగర్‌లో జరిగింది. కాశికుంటకు చెందిన అక్బర్(27), సంగీత రెండేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకొని రుద్రమనగర్‌లో ఉంటున్నారు. ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి ఇంట్లోకి చొరబడి వారిని కొట్టి పారిపోయారు. అపస్మారకస్థితిలో ఉన్న భార్యాభర్తలను స్థానికులు అంబులెన్స్‌లో ఎంజీఎం దవాఖానకు తరలించారు. మిల్స్‌కాలనీ పోలీసులు విచారణ చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ I, MUBIN SULTANA W/o Md Khaja Shamsuddin R/o H.No. 2-7-848, Alipura, Subedari, Hanamkonda, Hanumakonda Dist., T.S. In my Passport my Spouse Name has been wrongly mentioned as MOHAMMED KHAJA SHAMSHUDDIN GULRAIZ instead of MD KHAJA SHAMSUDDIN.
NTW-000

CHANGE OF NAME
I, KONDAVEETI DHANRAJ S/o KONDAVEETI BARTHALOMAIAH R/o H.No. 5-161/1, Vanchanagiri Village of Geesugonda Mandal, Warangal District, T.S. In my Passport my Name has been wrongly mentioned as KONDAVEETI DHANARAJ instead of KONDAVEETI DHANRAJ.

FOR SALE

★Shop in Auto Nagar 45 Lakhs (Rs. 9000/- Getting Rent), House in Kasibugga 45 Lakhs (Rs. 6,200/- Getting Rent). Cont: 9492199961.
NTW-314865

డాక్యుమెంట్స్ పోయినది
పత్తి సాయికిరణ్ దస్తావేజు నెం. 6696/2022 ద్వారా పాశం శశిరేఖ గారి నుండి ఖరీదు చేసినటువంటి దాని యొక్క లింక్ డాక్యుమెంట్ నెం. 4411/2013, తేది. 22-5-2013 జనగామ నుండి ఇంటికి వెళ్తుండగా మార్గ మధ్యలో జిరాక్స్ సెంటర్‌లో జిరాక్స్ తీసుకొన్న తర్వాత పోయినది. ఎంత వెతికినా దొరకలేదు. దయచేసి దొరికినవారు వెంటనే సంప్రదించగలరు.
Call: 6303368170

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి

కరీమాబాద్/ఖిలావరంగల్/గీసుగొండ/నర్సంపేట/కాశీబుగ్గ/నర్సంపేట రూరల్/నెక్కొండ, ఆగస్టు 9: జిల్లావ్యాప్తంగా భక్తులు శుక్రవారం నాగుల పంచమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఉర్సులోని నాగేంద్రస్వామి ఆలయంలో ఈవో ప్రసాద్ ఆధ్వర్యంలో

కరీమాబాద్: దేవుడి ప్రతిమలపై పాలు పోస్తున్న భక్తులు

ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు వల్లీదేవసేన సమేత సుబ్రమణ్యేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఖిలావరంగల్‌లోని రాతికోట అగడ్త వద్ద ఉన్న నాగమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. గీసుగొండ మండలం ఊకల్ నాగేంద్రస్వామి, కొమ్మాల శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి సతీమణి సునంద, సీఐ బాబులాల్ దర్శించుకున్నారు. నర్సంపేటలో నాగేంద్రస్వామి, సుబ్రహ్మణ్యస్వామికి భక్తులు పూజలు చేశారు. వరంగల్ స్టేషన్‌రోడ్‌లోని ఆకారపు వారి గుడిలోని శ్రీకాశీవిశాలాక్షి అమ్మవారిని ప్రధానార్చకుడు లంకా శివకుమార్‌శర్మ ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. కాశీబుగ్గ ఓసిటీ రోడ్డులోని రేణుకాఎల్లమ్మ నా గేంద్ర సమేత ఆలయంలో భక్తులు తరలివచ్చి పూజలు చేశారు. దిడ్డి సువర్ణ, కూచన సునీత, రాచర్ల లక్ష్మి, బుద్ద రాధ, రాజేశ్వరి, స్వరూప, విజయ, మానస, సరిత, గంగ,

కాశీబుగ్గ ఓసిటీలోని రేణుకాఎల్లమ్మ ఆలయ ఆవరణలో పాలు పోస్తున్న మహిళలు

మంచాల ఉమ పాల్గొన్నారు. నర్సంపేటరోడ్డులోని కనకదుర్గమాత ఆలయంలో నాగేంద్రుడికి మహిళలు పాలు పోశారు. నర్సంపేట మండలం సర్వాపురంలోని నాగేంద్రస్వామి ఆలయం, ద్వారకపేట వేంకటేశ్వరస్వామి ఆలయం, మాదన్నపేట పెద్ద చెరువుకట్టపై ఉన్న శివాలయంలో భక్తులు పూజలు చేశారు. సర్వాపురం శివారులోని నాగమయ్య ఆలయాన్ని దర్శించుకున్నారు. నెక్కొండలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో పంచామృతాభిషేకాలు నిర్వహించారు. మహిళలు పుట్టలో పాలు పోసి పుట్ట బంగారం ధరించారు.

క్విట్ ఇండియా స్ఫూర్తితో ఉద్యమిస్తాం

తెలంగాణ రైతు, కార్మిక సంఘాలు

ధర్నా చేస్తున్న నాయకులు

వరంగల్ చౌరస్తా, ఆగస్టు 9: క్విట్ ఇండియా స్ఫూర్తితో రైతు రాజ్యాన్ని స్థాపించేందుకు ఉద్యమిస్తామని తెలంగాణ రైతు, కార్మిక సంఘాల నాయకులు అన్నారు. క్విట్ ఇండియా దినోత్సవాన్ని పురస్కరించుకొని సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల జాతీయ సమన్వయ కమిటీ పిలుపు మేరకు శుక్రవారం వరంగల్ హెడ్ పోస్టాఫీస్ సెంటర్‌లో కార్మిక సంఘం నాయకుడు గంగుల దయాకర్ ఆధ్వర్యంలో మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ రమేశ్, సోమిడి శ్రీనివాస్, రాచర్ల బాలరాజు, గన్నారపు రమేశ్, రామస్వామి, నర్రా ప్రతాప్, గోనె కుమారస్వామి, సాగర్, కృష్ణ, బాబురావు, ఐలయ్య, ఇస్మాయిల్, రవి పాల్గొన్నారు.

విద్యుత్ మోటర్లకు కెపాసిటర్లు తప్పనిసరి

కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్ అధికారులు

చెన్నారావుపేట/పర్వతగిరి, ఆగస్టు 9: రైతులు విద్యుత్ మోటర్లకు తప్పనిసరిగా కెపాసిటర్లు బిగించుకోవాలని ఎస్ఈ మధుసూదన్‌రావు కోరారు. అక్కల్‌చెడ గ్రామంలో శుక్రవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ వినియోగంపై రైతులకు సూచనలు చేశారు. అధికారులు, సిబ్బంది అనుమతి లేకుండా రైతులు లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతులు చేయొద్దని కోరారు. కార్యక్రమంలో డీఈలు ఆనందం, శ్రీధర్, ఏఈ జోగానంద్ పాల్గొన్నారు. పర్వతగిరి మండలం ఏనుగల్‌లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. డీఈ భిక్షపతి పాల్గొని విద్యుత్ పొదుపుపై రైతులకు అవగాహన కల్పించారు.

బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా నాగరాజు

బైరి నాగరాజు

కరీమాబాద్/ఖిలావరంగల్/గీసుగొండ, ఆగస్టు 9: బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా ఉర్సు ప్రాంతానికి చెందిన బైరి నాగరాజు శుక్రవారం నియమితులయ్యారు. అలాగే, బీజేపీలో జిల్లా మోర్చాలను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ తెలిపారు. ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా పోలెపాక మార్టిన్‌లూథర్, మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా సర్దార్ గోవింద్‌సింగ్, మహిళా మోర్చా అధ్యక్షురాలిగా కాసు శిల్ప, కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా బైరి నాగరాజు, ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా బానోత్ వీరన్నను నియమించారు.

బోనమెత్తిన నన్నపునేని

ఖిలావరంగల్, ఆగస్టు 9: వరంగల్ 37వ డివిజన్ ఎంఎంనగర్‌లో పోచమ్మ, పోతలింగన్న, నాగులమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ బోనం ఎత్తుకొని కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు.

బోనం ఎత్తుకున్న నరేందర్


మత్తడి దుంకుతున్న పాకాల సరస్సు

మత్తడితో కనువిందు

ఖానాపురం, ఆగస్టు 9: పాకాల సరస్సు పూర్తిస్థాయిలో నిండి శుక్రవారం ఉదయం నుంచి మత్తడి దుంకుతున్నది. మత్తడిని వీక్షించేందుకు సందర్శకులు పెద్దత్తున తరలివస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాకాలను సందర్శించి మత్తడి వద్ద పూజలు చేశారు.

చరక మహర్షి జయంతి

కాశీబుగ్గ, ఆగస్టు 9: వరంగల్ ప్రభుత్వ అనంతలక్ష్మి ఆయుర్వేద వైద్య కళాశాలలో శుక్రవారం చరక మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ప్రిన్సిపాల్ డాక్టర్ అనసూయ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయుర్వేద చికిత్స పితామహుడు చరక మహర్షి అని కొనియాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కుడికాల అశోక్‌కుమార్, ప్రొఫెసర్లు శ్రీధర్, సిరాజోద్దీన్, సాంబమూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మహేశ్, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ డ్రైవర్ మృతి

గీసుగొండ, ఆగస్టు 9: చికిత్స పొందుతూ లారీ డ్రైవర్ మృతి చెందిన ఘటన మచ్చాపురంలో జరిగినట్లు సీఐ బాబులాల్ తెలిపారు. చెన్నారావుపేట మండలం పాపయ్యపేటకు చెందిన బాకీ సుధాకర్(48) వరంగల్‌లో లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నడు. జూలై 28 సాయంత్రం విధులు ముగించుకొని వరంగల్ నుంచి తన బైక్‌పై ఇంటికి వస్తుండగా మచ్చాపురం వద్ద అదుపుతప్పి కింద పడడంతో తలకు తీవ్ర గాయమైంది. హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఆయన తెలిపారు.

చెక్కుల పంపిణీ

చెన్నారావుపేట, ఆగస్టు 9: మండలకేంద్రంలోని సొసైటీలో రుణమాఫీ రెన్యువల్ చెక్కులను శుక్రవారం రైతులకు అందజేసినట్లు చైర్మన్ సత్యనారాయణరెడ్డి తెలిపారు. రూ. 1.50 లక్షలలోపు రుణమాఫీ అయిన రైతులు రెన్యువల్ చేసుకోవాలని కోరా రు.

యువకులకు గాయాలు

చెన్నారావుపేట, ఆగస్టు 9: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలైన ఘటన పాతముగ్దుంపురం శివారులో శుక్రవారం జరిగింది. గ్రామానికి చెందిన రాజశేఖరాచారి నర్సంపేటలో బైక్ మెకానిక్‌గా పని చేస్తున్నాడు. నర్సంపేట నుంచి బైక్‌పై ఇంటికి వస్తుండగా, నర్సంపేటకు బైక్‌పై వెళ్తున్న జోజిపేట నారాయణతండాకు చెందిన రమేశ్ ఎదురుగా ఢీకొట్టాడు. ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో దవాఖానకు తరలించినట్లు స్థానికులు తెలిపారు.

'తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి'

చెన్నారావుపేట,ఆగస్టు 9: రంగారెడ్డి జిల్లా ఫరూక్‌నగర్ మండల నాయబ్ తహసీల్దార్ ఆనంద్‌నాయక్‌పై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షుడు కొండమల్లు రవి శుక్రవారం కోరారు. ఆనంద్‌నాయక్ కార్యాలయ ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తూ అసభ్య పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగులు భోజన విరామ సమయంలో నిరసన తెలిపి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

నేడు విద్యుత్ లైన్లకు మరమ్మతులు

రాయపర్తి, ఆగస్టు 9: రాయపర్తి, మైలారం, సన్నూరు విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో శనివారం విద్యుత్ లైన్లలో మరమ్మతులు చేయనున్నట్లు ఏడీఈ కన్న రాజు తెలిపారు. మైలారం, జగన్నాథపల్లి, నానుతండా, శివరామపురం మిషన్ భగీరథ, పోతిరెడ్డిపల్లి, మొరిపిరాల, సన్నూరు, సుభాష్‌తండా, వెంకటేశ్వరపల్లి, గట్టికల్, జయరాంతండా(ఎస్), బాలూనాయక్‌తండా ఫీడర్లలో ఉదయం 7 నుంచి ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

విద్యార్థినులకు పౌష్టికాహారం అందించాలి

ఖానాపురం, ఆగస్టు 9: విద్యార్థినులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం అందించాలని డీటీడీవో సౌజన్య అన్నారు. శుక్రవారం ఆమె అశోక్‌నగర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేశారు. రికార్డులతోపాటు కిచెన్‌షెడ్, పాఠశాల ఆవరణను, తరగతి గదులను పరిశీలించారు. ప్రతి విద్యార్థికి మెనూ అమలు చేయాలన్నారు. టెన్త్ విద్యార్థులు వందశాతం ఫలితాలతోపాటు 10 జీపీఏ సాధించేలా ఇప్పటి నుంచే కృషి చేయాలన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో భారతి, ఏపీవో సునీత, ఎస్‌వో మేనక, సీఆర్టీలు పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న డీటీడీవో సౌజన్య

స్వాతంత్ర్య వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

ఖిలావరంగల్, ఆగస్టు 9: ఖిలావరంగల్ ఖుష్‌మహల్ మైదానంలో స్వాతంత్ర్య వేడుకలకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో స్వాతంత్ర్య వేడుకల నిర్వహణకు చేపట్టాల్సిన పనులపై అన్ని శాఖల అధికారులతో శుక్రవారం ఆమె సమీక్షించారు. వేడుకలకు ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధులను ఆహ్వానించాలన్నారు. మైదానంలో తాగునీరు, మొబైల్ టాయిలెట్లు, రెయిన్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. సంక్షేమ పథకాల స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలను కనుల పండువగా నిర్వహించేలా విద్యార్థులను సిద్ధం చేయాలని డీఈవోను ఆదేశించారు. సమీక్షలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్డీవో కౌసల్యాదేవి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు సీఐ చేయూత

బెల్ట్‌లను అందజేస్తున్న ఎస్సై

మట్టెవాడ, ఆగస్టు 9: మట్టెవాడ ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు మట్టెవాడ సీఐ గోపి చేయూతనిచ్చారు. శుక్రవారం ఆ యన రూ. 20 వేల విలువైన నోట్‌బుక్స్, బెల్టులు, ఐడీకార్డులను బహూకరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులతో కలిసి ఎస్సై విఠల్ మొక్క నాటారు. కార్యక్రమంలో చమక్ ఫౌండేషన్ ప్రతినిధి మహ్మద్ అజాం, కొలిపాక వైష్ణవి, మమత పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

దుగ్గొండి, ఆగస్టు 9: వరంగల్-నర్సంపేట ప్రధాన రహదారిపై గిర్నిబావిలో శుక్రవారం నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిబంధనలు పాటించని వాహనదారులకు జరిమానా విధించారు. దుగ్గొండి సీఐ రాజగోపాల్, ఎస్సై వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.